మంత్రి కనుసన్నల్లో బిగ్ భూదందా!

రాయదుర్గంలో 99 ఎకరాల ప్రభుత్వ భూమికి ఎసరు

- ఆ భూముల విలువ 10 వేల కోట్లకు పై మాటే
- బిగ్‌షాట్‌తో ఒప్పందం చేసుకున్న మాజీ ఎంపీ దంపతులు
- అడ్వాన్స్‌గా 50 కోట్ల రూపాయలు చెల్లింపు
- రాష్ట్రానికి చెందిన ఓ కీలక మంత్రి మధ్యవర్తిత్వం
- భేటీలో పాల్గొన్న పల్నాడు ప్రాంత ఎమ్మెల్యే, కోనసీమకు చెందిన మరో మాజీ ఎమ్మెల్యే
- భూముల కొనుగోలు కోసమే ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వచ్చిన బిగ్‌షాట్

రాయదుర్గం పరిధిలోని ప్రభుత్వ భూమి

హైదరాబాద్, నవంబర్ 23(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ రాయదుర్గంలోని అత్యంత ఖరీదైన ప్రభుత్వభూమిని ప్రయివేట్ వ్యక్తులకు చెందిన భూమిగా రికార్డులు సృష్టించి, దానిని కారుచౌకగా ఒక బిగ్‌షాట్‌కు విక్రయిస్తున్న వ్యవహారమొకటి బట్టబయలైంది. ఈ వ్యవహారంలో రాష్ట్రానికి చెందిన ఒక కీలకమంత్రి చక్రం తిప్పుతున్నట్టు సమాచారం. సదరు భూమిని నిజాం కాలం నుంచీ ప్రభుత్వభూమిగానే రెవెన్యూ రికార్డుల్లో పొందుపరుస్తుండటం గమనార్హం. దానిని 1908 సంవత్సరం కంటే ముందు నుంచి 1982 వరకు రెవెన్యూ రికార్డుల్లో 'సర్కారు కంచె'గా పేర్కొన్నారు. 1982లో ఈ భూమికి అకస్మికంగా జీపీఏ హోల్డర్ పుట్టుకొచ్చాడు. 125 ఎకరాలు అమ్ముకున్నట్టు పత్రాలు పుట్టించాడు. భూమిని కబ్జాలోకి తీసుకోవడానికి ప్రయత్నించాడు. అప్పట్లో రెవెన్యూ అధికారులు అడ్డుకొని కేసులు పెట్టారు. ప్రభుత్వం 2010లో ఇందులో కొంతభూమిని ఏపీఐఐసీకి అప్పగించింది. మిగిలిన భూమిని తన ఆధీనంలోనే పెట్టుకున్నది. ఇప్పుడది హైదరాబాద్‌లోనే అత్యంత విలువైన భూమి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో 42 ఏండ్ల క్రితమే చెల్లవని తేల్చిన నకిలీపత్రాలను మళ్లీ వెలికితీశారు. ఒక మాజీ ఎంపీ భర్తను రంగంలోకి దింపి మ్యుటేషన్‌కు దరఖాస్తు చేయించారు. దానిని ప్రైవేటు పట్టాల ముసుగులో ఒక మల్టీనేషన్ బిగ్‌షాట్‌కు కట్టబెట్టేందుకు ఇటీవలే హైదరాబాద్‌లోని ప్రముఖ హోటల్‌లో చర్చలు జరిపారు. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గం పన్‌మఖ్తా గ్రామ పంచాయతీ పరిధి సర్వే నంబర్ 83లోని 99 ఎకరాల ప్రభుత్వ భూమిని సదరు బిగ్‌షాట్‌కు విక్రయిస్తూ ఒప్పందాలు పూర్తయ్యాయి. ఈ మేరకు అడ్వాన్స్ కింద రూ.50 కోట్లు చేతులు మారాయి. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఒక మంత్రి సమక్షంలోనే డీల్ కుదిరిందని అత్యంత విశ్వసనీయంగా తెలిసింది.

ఇదీ ఆ భూమి చరిత్ర

1317 ఫస్లీ (క్రీస్తు శకం 1908) ప్రకారం పన్‌మఖ్తా గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వే నంబర్ పరిధిలో మొత్తం 525.36 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. అప్పట్లో పశువుల మేతకు వదిలేసిన కంచె ఇది. 1321 ఫస్లీ (క్రీస్తు శకం 1912) రెవెన్యూ రికార్డుల్లో 'సర్కారీ కంచె'గా పేర్కొని, సాగుకు పనికి రాని భూమిగా గుర్తించారు. మొహమ్మద్ జమాలుద్దీన్ అనే వ్యక్తి 1336 ఫస్లీలో రాయదుర్గ్ గ్రామంలో లావుని పై పట్టా మంజూరు కోసం దరఖాస్తు చేసుకోగా, అప్పటి అధికారులు ఆ అభ్యర్థనను తిస్కరించినట్టు రెవెన్యూ నివేదికల్లో ఉన్నది. అయితే, అతనే ఆ భూమిని సయ్యద్ అహ్మద్‌రజ్వీతో పాటు మరో 11 మంది పేర్ల మీదికి మార్చినట్టు తెలుస్తున్నది. ఒక రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నంబర్‌ను పహాణీలో పొందుపరిచి మొహమ్మద్ జమాలుద్దీన్ నుంచి సయ్యద్ అహ్మద్‌రజ్వీకి భూమిని బదలాయించినట్టు 1954-55 ఖాస్రా పహాణీ పట్టేదార్ కాలంలో రాశారు. వాస్తవానికి సయ్యద్ అహ్మద్‌రజ్వీ పేరు స్పష్టంగా ఏమీ లేదు. పేర్లు గుర్తించలేనంతగా ఖాస్రా పహాణీ చిరిగిపోయింది. అనుమానం వచ్చిన రెవెన్యూ అధికారులు పహాణీలో ఉన్న పేర్ల మీద, పొందుపరిచిన సేల్‌డీడ్ నంబర్ మీద విచారణ జరిపారు. పహాణీలో పొందుపరిచినది ఫేక్ డాక్యుమెంటుగా గుర్తించారు. అది రాయదుర్గం పన్మక్తా గ్రామానికి చెందిన డాక్యుమెంట్ కాదని, బండిగడ్డ గ్రామానికి చెందిన సర్వే నంబర్ 103కు చెందిన 444.33 ఎకరాల భూమికి సంబంధించినదని నిర్ధారించారు. పట్టేదారు హక్కులను రద్దు చేశారు.

1976-82 మధ్య ఏం జరిగింది?

రుక్నుద్దీన్ అనే వ్యక్తి సర్వే నంబర్ 83లో 125 ఎకరాలను ఏ రామస్వామి అనే మరో వ్యక్తికి జీపీఏ చేసినట్టు 1976లో పత్రాలు సృష్టించారు. ఎవరీ రుక్నుద్దీన్? ఏ హక్కుల ఆధారంగా ఆయనకు జీపీఏ చేశారు? అనే ప్రశ్నలకు ఆధారాలు లేవు. జీపీఏ హోల్డర్ రామస్వామి 1982 మార్చిలో ఒక హౌసింగ్ సొసైటీ కార్యదర్శి పేరు మీదకి భూమిని బదలాయించినట్టుగా పత్రాలు సృష్టించినట్టు రెవిన్యూ విచారణలో తేలింది. ఆ వ్యక్తి తరువాత కాలంలో అప్పటి ఆర్డీవోను వివాహం చేసుకున్నట్టు తెలిసింది. ఇతనే 2008-09 సంవత్సరాల మధ్య ఎనిమిది బోగస్ కంపెనీలను సృష్టించి, ఆరు డాక్యుమెంట్ల ద్వారా 23 ఎకరాలు ఒక కంపెనీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టులో తేలింది. 2009లో ప్రతి కంపెనీకి 5 ఎకరాల చొప్పున ఏడు కంపెనీలకు కలిపి మరో 35 ఎకరాలు, మొత్తం కలిపి 53 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించినట్టు జేసీ కోర్టు నిర్ధారించింది. మిగిలిన భూమిని తన బంధువుల పేర్ల మీదకి మళ్లించారు. ఈ మొత్తం భూమికి యాజమాన్య హక్కులు కల్పించి, అమలు చేయాలని 1982లో రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. దీనిని రెవెన్యూ అధికారులు తిరస్కరించగా... జిల్లా కోర్టులు, హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో కూడా దావాలు వేశారు. అన్ని న్యాయస్థానాలు కూడా అభ్యర్థనను తోసిపుచ్చాయి. కానీ, 1990లో మాత్రం మిగులు భూమిని ప్రయివేటు పట్టాగా పేర్కొంటూ 99.07 ఎకరాల భూమిని జీపీఏ హోల్డర్‌కు స్వాధీనం చేయాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు చెప్పింది. అయితే, మరుసటి ఏడాది అంటే 1991లో సదరు హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసినట్టు చూపిన విక్రయ ఒప్పందపత్రాలకు చట్టబద్ధత లేదంటూ సేల్‌డీడ్‌లను రద్దు చేసింది. 2014లో రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టు 83/1, 83/2 సర్వే నంబర్లలోని 525.38 ఎకరాల భూమిని పూర్తిగా ప్రభుత్వ భూమిగా నిర్ధారించింది. బోగస్ సంస్థలను సృష్టించి, ఫేక్ డాక్యుమెంట్లతో భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని నిర్ధాంచింది. కోర్టుల్లో తనకు వ్యతిరేకంగా తీర్పులు వస్తున్న నేపథ్యంలో ఒక సంస్థ పేరు మీదున్న 23 ఎకరాల భూమిని ఒక ప్రైవేటు బ్యాంకుకు తనఖా పెట్టి రూ.42 కోట్లు రుణం పొందినట్టు, దీనికి అప్పటి ఆర్డీవోగా ఉన్న ఆయన భార్య ష్యూరిటీ సంతకం చేసినట్టు, ఈ డబ్బుతో తెలుగు సినిమా నిర్మించగా.. అది ఫ్లాప్ అయినట్టు తెలుస్తున్నది. దీంతో వారు బ్యాంకు లోన్ ఇన్‌స్టాల్‌మెంట్లు కట్టలేకపోవటంతో బ్యాంకు అధికారులు సీబీఐకి ఫిర్యాదు చేశారు. సీబీఐ విచారణలో ఆర్డీవోనే ష్యూరిటీ సంతకాలు చేయటంతోపాటు బ్యాంకుకు తప్పుడు సమాచారం ఇచ్చి భర్తకు సహకరించారని సీబీఐ చార్జిషీట్ వేసింది. ఈ నేపథ్యంలో 2015లో ప్రభుత్వం ఆమెను విధుల నుంచి తప్పించింది. ఈ కేసులో సీబీఐ కోర్టు వారికి ఐదేండ్ల జైలు శిక్ష కూడా విధించగా.. హైకోర్టు స్టే ఇచ్చినట్టు తెలుస్తున్నది.

తాజాగా కీలక మంత్రి కన్ను!

రెవెన్యూ రికార్డుల్లో మాత్రం ఇప్పటికీ సర్వే నంబర్ 83/2 ఖాతా నంబర్ 99లో 33.02 ఎకరాలు రుక్నుద్దీన్, ఖాతా నంబర్ 110లో 33.02 ఎకరాలు అజీజ్ ఫాతిమా, ఖాతా నంబర్ 101లో 33.02 ఎకరాలు అబ్దుల్ అజీజ్ పేరు సూచిస్తున్నాయి. కానీ, ఇప్పటివరకు వీరికి ఆధార్ అనుసంధానం లేదు. ఇప్పుడు ఇదే భూమి మీద ఒక కీలక మంత్రి కన్నుపడ్డది. ఇందుకు కారణం ఉన్నది. 1982 పుట్టుకొచ్చిన డాక్యుమెంట్ల చరిత్రను పరిశీలిస్తే.. రుక్నుద్దీన్ అనే వ్యక్తి ఏ రామస్వామికి జీపీఏ చేశాడు. ఏ రామస్వామి కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి భూమిని విక్రయించారు. ఆ సొసైటీ ఒక మాజీ ఎంపీ భర్త పేరు మీద ఉన్నది. పల్నాడు ప్రాంతానికి చెందిన తాజా ఎమ్మెల్యే ఒకరు, కోనసీమ ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఒకరు ఈ భూముల మీద పెట్టుబడులు పెట్టినట్టు తెలుస్తున్నది. వీళ్లంత కీలక మంత్రితో సన్నిహిత సంబంధాలున్న వాళ్లే కావడం గమనార్హం. ఎట్లాగైనా ఆ భూమిని తమ పేరు మీద పట్టా చేయాలని కోరడంతో సదరు మంత్రి, ముఖ్యనేత దృష్టికి తీసుకెళ్లి డీల్ ఓకే చేసినట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ఈ మేరకు సర్వే నంబర్ 83/2లోని ఖాతా నంబర్లు 99, 100, 101 మీద ఉన్న భూమిని మాజీ ఎంపీ భర్త పేరు మీదకు మ్యుటేషన్ చేయాలని దరఖాస్తు చేయించారు. ఈ నేపథ్యంలో 2023 ఆగస్టులో రాష్ట్ర హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం కూడా ఆ హౌసింగ్ సొసైటీకి భూమి క్రయవిక్రయ సేల్‌డీడ్‌లు బోగస్ అని తేల్చింది. అవి బోగస్‌పత్రాలు కావని నిరూపించుకోవడంలో సొసైటీ విఫలం అయిందని తీర్పు చెప్పింది. దీంతో అది ప్రభుత్వభూమేనని నిర్ధారణ అయింది. అయినా, ఇటీవల అడ్వకేట్ జనరల్ ఒకరు దానిని ప్రైవేటు పట్టాగా నిర్ధారిస్తూ దరఖాస్తుదారునికి మద్దతుగా అఫిడవిట్ ఇచ్చారు. ఇదే ఏడాది జూన్‌లో టీఎస్ఐఐసీ 99.06 ఎకరాల భూమికి నిరభ్యంతర పత్రం ఇచ్చింది. ఈ రెండు పత్రాలను జత చేస్తూ మాజీ ఎంపీ భర్త మ్యుటేషన్ చేసి పట్టాలు ఇవ్వాలంటూ రెవిన్యూ అధికారులను అభ్యర్థించారు. ఈ భూమినే ఒక బిగ్‌షాట్‌కు కట్టబెట్టేందుకు అక్టోబర్‌లో హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ హోటల్‌లో చర్చలు జరిపినట్టు తెలిసింది. మాజీ ఎంపీ దంపతులు, ఏపీకి చెందిన తాజా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేతో కలిసి చర్చలు జరిగినట్టుగా తెలుస్తున్నది. రాష్ట్ర కీలక మంత్రి ఒకరు ఇద్దరి మధ్య మధ్యవర్తిగా వ్యవహరించినట్టు సమాచారం. కేవలం 5 ఎకరాల భూమి ధరకే మొత్తం 99.06 ఎకరాలు విక్రయంచేటట్టు ఒప్పందం జరిగిందని సమాచారం. రూ. 50 కోట్లు అడ్వాన్స్ కింద వారికి అప్పగించినట్టుగా తెలిసింది. కాగా దీనిపై సదరు మంత్రి వివరణ కోసం ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

ప్రభుత్వ భూమిగా 99.07 ఎకరాలు

1976 లాండ్ సీలింగ్ యాక్ట్ అమల్లోకి వచ్చిన తరువాత ఇందులోంచి 424.13 ఎకరాల భూమిని అర్బన్ లాండ్ సీలింగ్ యాక్టు కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. అది పోనూ ఇంకా 99.07 ఎకరాలను మిగులు భూమి ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. అదే ఏడాది (1976) గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి నవంబర్ 23న 99.07 ఎకరాలు స్వాధీనం చేసుకున్నది. 1987 నవంబర్‌లో ఇదే భూమిని రెండుగా విభజన చేస్తూ భూ సంస్కరణ ట్రిబ్యునల్ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఉత్తర్వుల ప్రకారం 424.13 ఎకరాల భూమిని సర్వే నంబర్ 83/1 గాను, మిగిలిన 99.07 ఎకరాల భూమిని సర్వే నంబర్ 83/2గా విభజన చేస్తూ రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేశారు. మొత్తం భూమిని రెవిన్యూ డివిజనల్ అధికారికి(ఆర్డీవో) అప్పగించారు. 2006లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వే నంబర్ 83/1 కింద ఉన్న 424.13 ఎకరాల భూమిని జీవో నంబర్ 161 ద్వారా ఏపీఐఐసీకి కేటాయించింది. 2010 మేలో ఆ భూములను ఏపీఐఐసీకి అప్పగించింది. సర్వే నంబర్ 83/2 కింద ఉన్న 99.07 ఎకరాల భూమి ప్రభుత్వం ఆధీనంలోనే ఉన్నది.

బఫర్‌జోన్‌లో రంగనాథ్ ఇల్లు!

- పెద్దచెరువును మింగిన కృష్ణకాంత్ పార్క్
- హెచ్ఎండీఏ మ్యాప్‌లో చెరువు కనుమరుగు
- చెరువు ఆధారాలు బయట పెట్టిన బక్క జడ్సన్

వందేళ్ల నాటి మ్యాప్‌లో పెద్ద చెరువును చూపిస్తున్న బక్కజడ్సన్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్క్ దగ్గరలోనే రంగనాథ్ ఇల్లు ఉందని, అది చెరువు బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని కాంగ్రెస్ బహిష్కృతనేత బక్క జడ్సన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కొన్ని ఆధారాలు బయటపెట్టారు.

పార్కు కాదు పెద్ద చెరువు

"ప్రస్తుతం కృష్ణకాంత్ పార్కు ఉన్న ప్రాంతం ఒకప్పుడు పెద్ద చెరువు. చంద్రబాబు హయాంలో చెరువును పూడ్చి పార్కును నిర్మించారు. ఎక్కడైనా చెరువు గట్టున మైసమ్మ గుడి ఉంటుంది. కృష్ణకాంత్ పార్కుకు సమీపంలోని కట్ట మైసమ్మ ఆలయమే నిదర్శనం. పెద్ద చెరువు ఆధారాలు హెచ్ఎండీఏ మ్యాప్‌లో మనకు కనిపించవు. కానీ వందేండ్ల క్రితం నాటి మ్యాప్‌లో పెద్ద చెరువు ఆనవాళ్లను బక్క జడ్సన్ బయటపెట్టారు. చెరువు బఫర్ జోన్‌లో నిర్మించిన ఇంట్లో నివసించడంలేదని రంగనాథ్ నిరూపించుకోగలరా?" అని జడ్సన్ ప్రశ్నించారు.

పేదలకు ఓ న్యాయం.. సీఎం అన్నకు మరో న్యాయమా?

వెంగళరావునగర్‌లో రంగనాథ్ నివసిస్తున్న ఇల్లు పెద్ద చెరువు బఫర్ జోన్‌లో ఉంది. హైడ్రా పేరుతో రంగనాథ్ అన్యాయంగా పేదల ఇండ్లు కూల్చారు. బాధను చెప్పుకోవడానికి, సామాన్లు తరలించుకోవడానికి కూడా సమయం ఇవ్వలేదు. రెండు నెలలు కష్టపడి వందేళ్ల నాటి మ్యాప్ సేకరించాను. ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టాన్ని ఎందుకు అమలు చేయడం లేదు? ప్రజలకు ఓ న్యాయం, సీఎం అన్న తిరుపతి రెడ్డికి మరో న్యాయం ఉంటుందా? హైడ్రా కూల్చివేత బాధితులకు పరిహారం చెల్లించాలి. **- బక్క జడ్సన్, కాంగ్రెస్ బహిష్కృతనేత**

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను	వరుడు కావలెను
★రెడ్డి:28 Yrs, 6Ft, B.Tech, MS, USA, SWE, USA, 200K P/A, 30 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★ బ్రాహ్మిణ్:26 Yrs, 5'4", B.Tech SWE, 8 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:27 Yrs, 5'10", B.Tech, MBA, Sr.SWE, Bangalore, 40 Lakhs P/A, 50 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★రెడ్డి:25 Yrs, 5'5", B.Tech, MS, (USA), SWE, USA, 130K P/A, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★కాపు:27 Yrs, 5'8", B.Tech, SWA Hyd, 30 Lakhs P/A. Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★రెడ్డి:25 Yrs, 5'6", B.Pharmacy M.S. Australia, Production Associate, Australia గల వధువుకు వరుడు కావలెను. 9701960229
★మున్నూరుకాపు:28 Yrs, 5'8", Ph.D (NIT), Asst. Professor, 17 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444	★కాపు:26 Yrs, 5'5", B.Tech., Sr. SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444
★క్షత్రియ:28 Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 20 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★మున్నూరుకాపు:24 Yrs, 5'4", B.Tech., SWE, Bangalore, 12 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 7207930999
★యాదవ:26 Yrs, 5'9", B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★ముదిరాజ్:25 Yrs, 5'3", B.Sc., Govt., Emp. 60,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★నాయీ బ్రాహ్మణ్: 28 Yrs, 5'8", B.Tech, Govt.Emp.,Hyd, 50,000/- P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★హిందూ మాల:26 Yrs, 5'4", B.Tech., SWE, Hyd, 60,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★హిందూ మాల: 27 Yrs, 5'8', B.Tech., SWE, Hyd, 14 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★మాదిగ:27 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 12 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★మాదిగ:28 Yrs, 5'10", B.Tech., Sr. Software Engineer, Hyd, 11 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9010051444	★CASTE NO BAR: 26 Yrs, 5'4" B.Tech., SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444
★రెడ్డి 2nd Match: 37 Yrs,5'8", B.Tech, M.S., USA, SWE, USA, 200 K P/A, 70 Cr. ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599	★మున్నూరుకాపు-CASTE NO BAR: 2nd Match: 33 Yrs, 5'5", B.Arch, Arciteature, Hyd, 12 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

వేదికలు

★ శ్రీ:: అన్ని, కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు/వరుల వివాహ సంబంధములకై మీ ఫొటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. "మా సేవ" మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949

★ ఫ్రీ రిజిస్ట్రేషన్: కాపు, మున్నూరుకాపు వధూ వరులకు స్వయంవరం, 15 డిసెంబర్ 2024. వేదిక: కమలానగర్ వెల్ఫేర్ ఆఫీస్. ECIL, HYD-062, Time: 10 AM to 4 PM. Ph: 9704656103, (9533608887-WhatsApp)

వేదికలు

★ Sri Shakti Ganesh Marriage Bureau. Events,Catering (ALL HINDU CASTES) Ph: 7095422426, 9705490653

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

పెట్రోల్ పోసుకున్న రైతు దంపతులు

- ధాన్యం బాగాలేదని లారీని వెనక్కి పంపిన మిల్లు యాజమాన్యం
- రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం
- యాదాద్రి జిల్లా అన్నారంలో ఘటన
- ధాన్యాన్ని మరో మిల్లుకు తరలించిన తహసీల్దార్

అన్నారం కొనుగోలు కేంద్రంలో రైతుతో మాట్లాడుతున్న తహసీల్దార్ దయానందం

తుంగతుర్తి, నవంబర్ 23 : ఐకేపీ కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యం బాగాలేదని మిల్లర్లు దిగుమతి చేసుకోకుండా వెనక్కి పంపడంతో మనస్తాపం చెందిన రైతు దంపతులు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించారు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామ ఐకేపీ కొనుగోలు కేంద్రం వద్ద శనివారం చోటుచేసుకున్నది. మద్దిరాల మండలం చౌళ్లతండాకు చెందిన గుగులోతు కీమానాయక్ తాను పండించిన ధాన్యాన్ని అన్నారంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాడు. నిర్వాహకులు తేమ శాతం చూసి కాంటా వేసి మరో ముగ్గురు రైతుల ధాన్యంతో కలిపి లారీలో కోదాడలోని వెంకటరమణ రైస్ మిల్లుకు ఈ నెల 17న పంపించారు. తాలు అధికంగా ఉన్నదని సదరు మిల్లు యాజమాన్యం దిగుమతి చేసుకోలేదు. రైతులు వెళ్లి మాట్లాడగా క్వింటాకు 7 కిలోల తరుగు తీస్తేనే దిగుమతి చేసుకుంటామని చెప్పారు. అందుకు రైతులు ఒప్పుకోలేదు. దీంతో మిల్లర్లు శనివారం ధాన్యాన్ని వెనక్కి పంపించగా మనస్తాపానికి గురైన రైతు కీమానాయక్, అతని భార్య పున్నమ్మ అన్నారంలోని కొనుగోలు కేంద్రం వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. అక్కడే ఉన్న రైతులు పెట్రోల్ బాటిల్ లాక్కోవడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ దయానందం కొనుగోలు కేంద్రం వద్దకు వచ్చి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ధాన్యం లారీని మరో మిల్లుకు పంపిస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రం ఏజెన్సీని తొలగించి ఆ బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తున్నట్టు తెలిపారు. సదరు ధాన్యం లారీని మరో మిల్లుకు పంపించి దిగుమతి చేయించారు.

కరెంట్ షాక్‌తో రైతు మృతి

రమేశ్ నాయక్ (ఫైల్)

నవాబ్‌పేట, నవంబర్ 23 : మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం నీర్సాబ్‌తండాకు చెందిన రైతు రమేశ్ నాయక్(36)కు రెండున్నర ఎకరాల పొలం ఉన్నది. వరి సాగుకు నీళ్లు పెట్టేందుకు శుక్రవారం రాత్రి పొలానికి వెళ్లాడు. అక్కడ బోరు ఆన్‌చేసేందుకు ప్రయత్నించగా.. అప్పటికే మోటర్ కనెక్షన్ ఉన్న స్టార్టర్ డబ్బా వద్ద విద్యుత్తు వైర్ తెగిపోయి ఉండటం ప్రమాదవశాత్తు కాలికి తాకడంతో విద్యుత్తు షాక్ తగిలింది. పక్క పొలంలోని రైతు ధర్మానాయక్ గమనించి వెంటనే రమేశ్ కుటుంబసభ్యులకు సమాచారం అందించాడు. వారు అక్కడకు చేరుకొని మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై విక్రమ్ పేర్కొన్నారు.

ప్రచార పాలనపై తిరగబడ్డ రైతులు

- ఏడాది గడుస్తున్నా రుణమాఫీ ఎటుపాయే?
- ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ నైజమని ఆగ్రహం
- సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో కళాబృందం ప్రచార రథాన్ని అడ్డుకున్న రైతులు, ప్రజలు

పుల్కల్, నవంబర్ 23: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్నా పంట రుణమాఫీ చేయలేదని రైతులు, ప్రజలు మండిపడ్డారు. శనివారం సంగారెడ్డి పుల్కల్ మండల కేంద్రానికి వచ్చిన ప్రచార రథం కళాబృందాన్ని రైతులు అడ్డుకొని వెళ్లగొట్టారు. ఈ ఘటన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న అందోల్ నియోజకవర్గంలో చోటుచేసుకున్నది. ఆరు గ్యారంటీల అమలుపై ప్రచార శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు సర్కార్ అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగానే కళాబృందం పుల్కల్ చేరుకున్నది. మార్కెట్ సమీపంలో కళాకారులు పాటలు పాడుతూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరిస్తుండగా.. రైతులు, ప్రజలు అడ్డుకున్నారు. రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతమందికి మాఫీ చేసిందో చెప్పాలని నిలదీశారు. ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. 'మీరు ఒద్దు, మీ పథకాలు వద్దు' అని ముక్తకంఠంతో తెలిపారు. ఏం ఒరగబెట్టారని ప్రభుత్వం ఉత్సవాలు జరుపుతుందో తెలుపాలని కళాకారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఎందుకు వచ్చారని ప్రచార రథాన్ని అడ్డుకుని వారిని గ్రామం నుంచి వెళ్లగొట్టారు. మంత్రి ఇలాకాలో ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందా? అని అక్కడున్న వారంతా గుసగుసలాడుకోవడం కొసమెరుపు.

సర్పంచుల బిల్లులపై సర్కారు అబద్ధాలు!

- 750 కోట్లు చెల్లించామన్న సీఎం
- అంతా బూటకమని సర్పంచుల జేఏసీ నాయకుల ఆగ్రహం
- సీఎం ప్రకటనపై నేడు హైదరాబాద్‌లో తాజా మాజీ సర్పంచుల నిరసన

హైదరాబాద్, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ): సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందర హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక మొండిచేయి చూపుతున్నది. అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా ఇప్పుడూ.. అప్పుడంటూ మభ్యపెడుతున్నది. గతంలో సర్పంచులు చేసిన పనులకు సంబంధించి కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రూ.588 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్టు లెక్కతేల్చింది. వీటితోపాటు కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత పంచాయతీల్లో చేపట్టిన వివిధ పనులకు మరో రూ.1200 కోట్లు చెల్లించాల్సి ఉన్నది. పెండింగ్ బిల్లులు ఈ డిసెంబర్ నెలాఖారులోగా చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల జేఏసీ డిమాండ్ చేసింది.